# నాటిక — తత్త్వమసి

— శ్రీ భాస్కరం ప్రభాకరం

[భూపాలరాగం మురళి (మోగుతూ వుంటుంది ఎక్కడో దూరాన. దానితో దూరాన "కదలిపోయే బాటసారీ" అనే పాట వినబడుతూ వుంటుంది. పాట మెల్లగా "ఫేడవుట్" అయే సమయంలో "ముందుకి....కొంచెం కుడి వైపుకి.... కొంచెం....ఎడమ వైపుకి....అల్లాగే.... కొద్దిగా తిరుగు....ఇటు....తొమాటునడు, కుడి....కాడి...." వంటి మాటలు వినబడుతూంటాయి.]

గొంతు: (పాట)

కదలిపోయే బాటసారీ
కదలిపోయే బాటసారీ
బెదరిపోవక సాగరా
అదను నీదే యోగరా.

ముళ్ళకంచెలు రాళ్ళు రప్పలు
ముప్ప తిప్పల డొంక దారులు
కళ్ళు రెండూ పొడుచుకున్నా
కానరానిది కటిక చీకటి ||కదలి||


డొంక తిరుగుడు అన్నగానీ
వంక లేని దారిగానీ
తెలుసుకున్నది ఘటిస్తే నీ
దారి బంగరు బాటరా ||కదలి||

తడుముకుంటూ, కొంటుకొంటూ
దారి గానక వెతుక్కుంటూ
కదలిపోతే నీకు దైవమె
ఎదురుగా దిగివచ్చురా. ||కదలి||

ఒక గొంతు: పది వందల ఆరు....పది వందల ఏడు....పది వందల ఎనిమిది....పది వందల తొమ్మిది....ఎదురుగుండా దూరాన ఎక్కడేనా దీపం కనబడుతోందా? ఆ బంగారు గొంతుకాయన వెయ్యిమెట్లు తిరి వాక కనబడుతుందన్నాడు కదా? సరిగ్గా చూడు, ఏమన్నా కనబడుతోందా?...

రెండో గొంతు: ఏం కనబడటం లేదయ్యా!

ఒక గొంతు: అది ఇంకా ఏమీ కనబడటం లేదా? ఇంకా ఎంతదూరం వెళ్ళాలి? నావల్ల కాదివి, భుజంమీద నువ్వు లేకపోతే, నా కే



"త్యాగరాజనుత...." (తిరువారూర్ త్యాగరాజ ఆలయం) ఫోటో: శ్రీ కె. శేషాంజనేయులు



## “ఈ ప్రయాణ మెప్పటికి?”

ఫోటో: శ్రీ వి. శీతు

కతుంటే, ఈపాటికి దేవుని దగ్గరికి మూడు మూటలు తిరిగేవాణ్ణి!

రెండో గొంతు: నాకే గాని కాళ్ళుంటే గబ గబ పరుగెత్తుకెళ్ళి కొండమీదికి, అక్కడే వుండిపోయేవాణ్ణి!

గుడ్డి: అందుకే నీకు కాళ్ళు లోపం. నాకు కళ్ళు లోపం.... అవును గాని... మనం తిప్పలు పడలేదు గదా!... తిప్పలు తోడయితే మా తం నా కష్టం అంతా వ్యర్థమే సుమా!

కుంటి: దారితప్పడానికి ఇన్ని దార్లు లేదయ్యా, వున్నాయి అ దారినిండా ముళ్ళకంచెలూ, రాళ్ళూ గొప్పలూ. మనం నడిచినది సరైన దారే.... ఈ పాటికి చేరుకునే వుండవలసినవాళ్ళం, నువ్వు ఇంకొంచెం త్వరగా నడిచివుంటే.

గు: హైగా, ఇదొకటా! నడవలేక నేను తన్నావుంటే, ఇంకా త్వరగా నడవలేదట! బతేవాడివి! అయినా నిన్నని యేం లాభం? నువ్వెప్పుడన్నా నడిచావా విన్నావా నా?

కుంటి: అందుకు గాదయ్యా పూరికే చెప్పానంతే.

గు: అంతేకన్న నువ్వు చేసే దేముంది? నా భుజంమీద కూర్చోవడమేగా! అప్పుడే వెయ్యి మెట్లు దాటేశాం, ఇంకా దీపం కనబడటం లేదు! నీతో చెప్పినవాడు కూడా గుడ్డివాడేనా యేం, నాలాగ!

కుం: ఆయన చూడకుండా చెప్పి వుండడు. తెల్లవారేటప్పటికి వుజ్జాయింపుగా నే అన్నాడో!

గు: అయితే పోదాం పద!

కుం: పద!

[నడుస్తుంటారు. పాట.]

గొంతు:

కదలిపోయే బాటసారీ
కదలిపోయే బాటసారీ
చెదరిపోవకే సాగరా
ఈ అడుగు నీదే యేగరా
దారి పక్కనె ఆరు నాగులు
దాగుకొన్నవి చూసుకోరా
ఆసెగలో అడుగేసుకుంటూ
అదె నీ గమ్య దారి పోరా. ||కదలి||
అతిలోతు గహ్వరాలు చేయుచు
అతి పైకి స్వర్గ చేయుచు
కొండనెలే ప్రభువుకోసం
కాలిందకే కదలిపోరా ||కదలి||

గు: ఏదో పాట వినబడుతోంది. కుంటీ, చూడు ఏదన్నా దీపం కనబడుతోందేమో!

కుం: లేదయ్యా. పాటపాడే దెవరో కూడా తెలియటం లేదు!

గు: ఎవరో మనలాంటి బాటసారులయి వుంటారు. ఆగమని కేకెయ్!

కుం: ఓహోయ్!....ఎవరో హో!.... (కేక వేస్తాడు. ఎవరూ పలకరు. పాట ఆగిపోతుంది) పద!

(గుడ్డివారు కుంటివారు నడిచి పోతూంటారు.)

* * *

గు: ఇంకా కనపడ లేదూ దీపం?

కుం: కనబడటం లేదయ్యా!

* * *

గు: ఇప్పుడో? చూడు!

కుం: ఆహా! లేదు!

* * *

గు: ఇంకా ఎంతదూరం నడవాలి? ఈ దారికి అంతూ పంతూ లేదా యేం?.... నేనింక నడవలేను! రాత్రంతా నడుస్తూనే వున్నాను! ఇంకా తెల్లారలేదు! వెలుతురే నా రాలేదు!....నాకు అలసటగా వుంది!.... కాస్సేపు కూర్చుందాం, రా!....భుజంమీద నుంచి దిగు!........అమ్మయ్య!....అవును గానీ, దేవుడు ఎప్పుడూ ఇంత దూరాన్నుంటాడేం?

కుం: పిచ్చివాడా,....మనందరికీ అందుబాటులో వుంటే, దేవుని గొప్పేముంది చెప్పు!....మనం కష్టపడితేగాని ఫలం దక్కుతుందా చెప్పు ఎప్పుడేనా?....

గు: అల్లాంటప్పుడు కొంతమందికి కాళ్ళిచ్చి కళ్ళివ్వకా, కొంతమందికి కళ్ళిచ్చి కాళ్ళివ్వకా మనను ఇలా ఏడిపిస్తాడేం భగవంతుడు?....

కుం: కాని, దేవుని దయ చూడు? కళ్ళు లేని నిన్నూ, కాళ్ళు లేని నన్నూ జతకూర్చాడు తన దగ్గరికి రమ్మని....అసలు దేవుని లీలంతా అంతేనయ్యా!....తనేమో ఎక్కడో దూరాన్నుంటాడు!....తను కావలిసిన వాళ్ళందరినీ యిలాంటి అగ్నిపరీక్షలు చేస్తూవుంటాడు... మనం దేవునికోసం పగలూ రాత్రీ, విసుగూ విరామమూ లేకుండా, తిండీ నిద్రా మానుకునీ, దారి కాని దారుల్లోంచి నడిచి తన దగ్గరికి రావాలి!....అంతకన్నా చిత్రమేమిటంటే.... ఇదిగో వింటున్నావా....గుడ్డీ!....నిన్నే!.... అరే! నిద్రపోయావా అప్పుడే!....పాపం! నడిచి నడిచి అలిసిపోయావు....(కుంటి ఆవలిస్తాడు) ఆ....నాకుకూడా నిద్దరొస్తోంది.... కాస్సేపు నేనుకూడా కునుకుతీస్తా........

* * *

(కల)

(గుడ్డి చేగవను వచ్చినట్లు కల. మంగళ వాద్యాలూ, మంత్రాలూ, గుడి జేగంటల గణగణలూ వినబడుతూంటాయి)

కుం: అదిగో గుడి! దేవాలయం! ఎంత అందంగా వుందీ. ఇంకొక్క ఫర్లాంగు నడిస్తే గుడి మెట్ల దగ్గర వుంటాం.

గు: అవును గానీ, దేవుడు భక్తులేం కోరితే అది యిస్తాడటగా!

కుం: ఓ!....అందులో సందేహ మేమిటి?

గు: నేను దేవుణ్ణి నాకు కళ్ళిమ్మని అడుగుతాను....మరి నువ్వో?

కుం: నా కోరిక అంత చిన్నది కాదు!

గు: ఏం? అలా అంటున్నావు?

కుం: నే నేదైనా అంటే—అందులో వున్న మాటంటే నీకు కోపం వస్తుంది గా—

గు: ఏమిటో చెబుదూ చంపక!

కుం: నువ్వేమనవు గద!

గు: ఈ సారికి అననులే, చెప్పు!

కుం: నీకు రెండు కళ్ళూ వచ్చాయనుకో, నీ కింతకాలంగా వున్న బాధ తప్పిపోతుంది. నీ కాళ్ళు పనిచేస్తాయి కాబట్టి ఇంకో మనిషి సాయం లేకుండా నీ అంతట నువ్వు పోగలవు. పోతావు కూడా!....ఇంతవరకూ నువ్వు ఎరగని కష్టాలు ఈ మాటు నువ్వు చూస్తావు. వినడమే కాకుండా, ఎన్నో హృదయ విదారకమయిన సంగతులు నీకు కనిపిస్తాయి. ఒక్కొక్కప్పుడు ఈ కళ్ళు పోతే బాగుండును అనుకుంటూ వుంటాను నేను. నీలో దురాశ కలగవచ్చు, దొంగబుద్ధులు పుట్టవచ్చు. కళ్ళూ కాళ్ళూ రెండూ వున్న నీకు మునుపటిలాగ ఎవరూ సానుభూతి చూపించరు. నీకు నువ్వే ఆధారమవుతావు. అప్పుడు నీలో ఇదివరకు లేని మమకారం, అహంభావం, ఈర్ష్య....ఎన్నో తయారవుతాయి....ఇంకా....

గు: ఆగు, ఆగు!....ఇంక చెప్పకు!.... నన్ను మోసం చేస్తున్నావ్! నే నిదేమీ ఎప్పుడూ చూడలేదు కదా అని, నాకిదేమీ తెలియదు కదా అని, నీకు తోచినవన్నీ చెప్తున్నావ్...కళ్ళుంటే నేను స్వతంత్రంగా బతకగలను....నాకు ఎవరి సానుభూతీ అక్కర్లేదు ....కళ్ళున్న వాళ్ళందరికీ వున్నాయా ఆ మమకారాలూ, అహంభావాలూ, ఈర్ష్యలూ?.... నేను నమ్మను. నాకు కళ్ళొస్తే నీలాంటివాళ్ళ సహాయం కోరడం మానేస్తానని నీ వుద్దేశం. నాకు తెలుసు.

కు: ఓరి పిచ్చివాడా! నీకు కళ్ళొస్తే నాకేం నష్టం? నీకు లోకం నిజస్థితి చూడాలని వుంటే తప్పకుండా కళ్ళే అడుగు. నాకేం?

గు: నాకు కళ్ళు లేవని....నాకేమీ కనపడదు కదా అని....నన్నెందరో మోసం చేస్తున్నారు!....నా వస్తువులూ, నా డబ్బులూ, చివరికి నేను కప్పుకున్న శాలువా—అన్నీ దొంగిలిస్తున్నారు?....నాకు కళ్ళే గాని కనబడితే....నన్ను నేను రక్షించుకోనూ?....

కుం: నేననేదల్లా పోతే....బాధ నుండి తప్పించుకుందామనే భ్రాంతితో....బాధను పెంచుకుంటున్నావని!

గు: బాధ ఎలాగా తప్పదుగా?

కుం: పోనీ—సరే! అలాగే!

గు: మరి....అయితే....నీ కోరికో?....

కుం: ఏమీ లేదు!

గు: కాళ్ళేగా?....

కుం: (నవ్వి) అవి తప్ప!

గు: అంటే!

కుం: నాకు ఈ బతుకుమీద అసహ్యం!

గు: నిజంగా?

కుం: ఆ! నిజంగా!....కానీ నా కొక్కటే కావాలి!

గు: అదే!....కాళ్ళు! (నవ్వుతాడు.)

[దేవాలయ శబ్దాలు ఫేడిన్. గణగణ గంటలూ, మంత్రాలూ....]

గు: ఎంతమంది వున్నారు గుడిలో?

కుం: వింతగా వుంది! శబ్దాలు వినిపిస్తున్నాయి! ఎవరూ కనబడటం లేదు!

గు: నీకు కూడా కళ్ళు పోయాయా?....

కుం: ఏమో!

గొం: మీకు ఇహం కావాలా, పరం కావాలా నాయనా?

గు: ఎవరో ఏదో అంటున్నారు చూడు!

కుం: నా కెవరూ కనబడటం లేదు!

(మిగతా 62 వ పేజీలో)



# ★ తత్త్వమసి ★

(10 వ పేజీ తరువాయి)

గు: చాలు....నన్ను మోసం చెయ్యకు!.... ఇంతదూరం నిన్ను మోసుకొచ్చాను.... కాస్త కృతజ్ఞత చూపించు.

గొం: నీకు ఇహం కావాలా, పరం కావాలా నాయనా?

గు: ఇందాకటి నుంచీ నేను నిన్ను చూడలేకుండా వున్నాను స్వామీ! ముందు నన్ను నిన్ను చూడనివ్వవూ?

గొం: నే నెవరికీ కనబడను నాయనా! మీరు నన్ను చూడలేరు!....కాని మీరు నాకోసం ఎంతో శ్రమపడి వచ్చారు!....మీ మనస్సుల్లో ఏవో కోరికలు దాచుకుని అవి అడుగుదామని వచ్చారు!....నేను రెండు వరాలు నిస్తాను. అందులో ఏదో వొకటి కోరుకోండి!....ముందుగా....

గు: ముందు నేను కోరుకుంటాను స్వామీ! నీ కోసం ఎన్నో ఆశలు పెట్టుకుంటూ వచ్చాను!

గొం: నువ్వేమంటావు నాయనా?

కుం: అలాగే కానీ స్వామీ!

గొం: అయితే, ఏమి నాయనా! నీకు కళ్ళు కావాలా, లేక....

గు: స్వామీ! కళ్ళు కావాలి! నాకు నా రెండు కళ్ళూ కావాలి! ఈ గుడ్డితనం భరించలేను! నా చుట్టూవున్న ప్రతి జీవమూ నా గుడ్డితనం ఆధారంగా చేసుకుని నన్ను బాధపెడ్తోంది. సుఖపడకుండా చేస్తోంది. ఎవ్వరినీ నమ్మలేను. నా ప్రక్కన వున్నవాళ్ళే నన్ను మోసం చేస్తున్నారు. ఈ చీకటి యాతన పడలేను. నాకు వెలుగు కావాలి! నాకు కళ్ళు కావాలి!

గొం: ఇంతదూరం నా కోసం తడుముకొంటూ వచ్చావు. బాగా ఆలోచించుకో నాయనా! నువ్వు కోరిన దివ్వడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, నువ్వు జాగ్రత్తగా కోరుకో.

గు: స్వామీ! మరోలా భావించకు! నేను కళ్ళకోసం మొహం వాచిపోయి వున్నాను. నాకు సూర్యుణ్ణి చూడాలనీ, మనుషులను చూడాలనీ, నేను నడుస్తున్న ప్రతి వస్తువునూ నా కళ్ళతో చూడాలని వుంది! కళ్ళులేవు కదా అని నన్ను అనుదినమూ మోసాలు చేసే వాళ్ళను పట్టి పల్లార్చాలని వుంది స్వామీ! నాకు కళ్ళు కావాలి!

కుం: స్వామీ! నా మొర విను. అతనిన్నెవరూ మోసం చెయ్యటం లేదు. అతనికి అనుమానం చాలా ఎక్కువ. అతని కేమడగాలో తెలియదు. అతనికేం కావాలో నువ్వే చూడు స్వామీ!

గు: నీకు తెలియదు నువ్వూరుకో కుంటీ! (అరుస్తాడు) స్వామీ! నాకు దృష్టి ప్రసాదించవూ?

గొం: సరేలే. నీకేం కావాలి నాయనా! నీ కాళ్ళా, నా సాయుజ్యమా?

కుం: తెలియక అడుగుతాను. సాయుజ్యమంటే ఏమిటి స్వామీ?

గొం: నా సాయుజ్యమంటే, నువ్వు నాతోనే వుంటావు, నేను నీతోనే వుంటాను. నువ్వే నేను—నేనే నువ్వు. అదే సాయుజ్యమంటే.

కుం: అంటే, నువ్వు నాతో జట్టు కడతా వన్నమాట!

గొం: అవును.

కుం: కాళ్ళు రావడం నాకు ఆనందదాయకమే గాని నాకు నీతో స్నేహమే కావాలి స్వామీ! నాకు నీ సాయుజ్యమే గావాలి!

గొం: అయితే నీకు నా సాయుజ్యం కావాలన్నమాట!

కుం: ఆ. సంతోషంగా.

గొం: మీ కోరికలు నెరవేరుస్తున్నాను. మీరు మీ వరాలను ప్రజలకు అపకారం కాకుండా వుపయోగించుకోవాలని వాంఛిస్తున్నాను. ఇదిగో....

(దేవాలయ శబ్దాలు గంభీరంగా అవుతాయి.)

గు: (కళ్ళొస్తాయి) ఉండండి! ఉండండి ఏదోలాగ వుంది. కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి....ఏమీ చూడలేకపోతున్నా.... అంతా మసకగా....లేదు!....ఈమాటు సరిగానే కనబడుతోంది....నువ్వేనా కుంటివాడివి? ....అరే, ఇల్లా వున్నావేమిటి?....అవి మనం ఎక్కిన మెట్లా....అదేనా ఆకాశం?....నీలంరంగు అంటే ఆ రంగేనా?....బలే!....ఎంత గమ్మత్తుగా వుంది!....

కుం: భగవాన్! ఎంత దయామయుడివి నువ్వు! ఇంతవరకు నువ్వొక్క వ్యక్తివనుకున్నాను కాని....ఇదేమిటయ్యా! ఇక్కడ నువ్వు....అక్కడ నువ్వు....అక్కడ నువ్వు....అక్కడ నువ్వు....ఎక్కడ చూసినా.... ఎందులో చూసినా చివరికి నాలోకూడా.... నువ్వే వున్నావయ్యా!....అదిగో ఆ కాశంలో ....ఆ పొద్దుపొడుపు చుక్కలో....ఆ చెట్టులో ఆ గుట్టలో....ఆ మెట్లలో....అంతా....ఎక్కడలా....స్వామీ! నువ్వు లేనిచోటే లేదేమయ్యా?....

గు: ఏమిటి కుంటీ మాట్లాడేస్తున్నావు?.... ఎవరితో?....

కుం: అల్లా అడుగుతావేం, అదిగో గుడ్డీ—అల్లా చూడు!....ఆ చెట్టుమీద!....ఆ పుట్ట మీద....

గు: ఎక్కడ? ఎవరు?

కుం: ఆ మెట్టుమీద!....నీ ముందు!.... నీలో!....నా ముందు!....

గు: మతిగాని పోయిందా ఏమిటి?.... ఏమిటి నీ వుద్దేశ్యం! నేను నిన్ను నమ్మతాననా?....ఆ!....అదా!....నీ దుష్టం నాకు తెలిసిందిలే!....నాకు కళ్ళు వచ్చాయి అని నేననుకుంటున్నాను కదూ....నన్నేడిపించడానికి అలా అంటున్నావు!....నాకు తెలియదూ నువ్వెప్పుడూ అబద్ధాలకోరువనీ?...ఏడీ దేవుడు?

కుం: ఏమిటి గుడ్డీ! హిరణ్యకశ్యపుడులాగ అడుగుతున్నావ్? దేవు డెక్కడని?.... నా వరం ఫలించింది....నాతో దేవుడు జట్టు కడుతున్నాడు!

గు: నీకు మతిపోయింది!....నీకు పిచ్చెక్కుతోంది!....

కుం: నాకు మతిపోలేదు!....

గు: ఏమయ్యోయ్! ఇంక నన్ను నువ్వు మోసం చెయ్యలేవు!

కుం: ఇంతపూర్వం నిన్ను మోసం చేసినట్టు!

గు: అయితే మునుపు చేసింది—

కుం: అబద్ధం!

గు: అది అబద్ధమయితే....ఇది నిజం (కొడతాడు)

కుం: ఎందుకు కొడుతున్నావ్ నన్ను.... అన్యాయంగా....

గు: అన్యాయమా? (మళ్ళీ కొడతాడు. కుంటివాడు "భగవాన్, భగవాన్, భగవాన్"....అంటూంటాడు)

గం: (ఫేడవుట్ లో) నే పోతున్నాను.... వెనక్కి నువ్వు ఇక్కడే నీ దేవుణ్ణి మోసుకుంటూండేం.... (పూర్తి ఫేడవుట్)

కుం: భగవాన్, ఏమిటిది?

గొం: కళ్ళుమూసు నాయనా, అదే ప్రపంచం!

కుం: నేను చెప్పాను స్వామీ అతనికి!

గొం: నేను విన్నాను నాయనా! అంతా విన్నాను!

కుం: మరి నాకు ప్రపంచంలో చెడ్డపేరు పెట్టి చాటుతాడేమో!

గొం: చాటవచ్చు!

కుం: మరి ఏలాగ?

గొం: చెడ్డపేరు రాకుండా చూసుకో వాలి! నిన్ను!

కుం: నిన్నొదిలి పెట్టి నే నెలా వెళ్ళను? ....ఒంటరి గాణ్ణి....నిన్నే నమ్ముకున్న వాణ్ణి!.... నిన్నొక్కడినే వదిలి వెళ్ళమంటావా?....స్వామీ!

గొం: అల్లా పిరికిపడతా వేం? .... నిన్ను నేనొదులుతా నా?....నీతో నేనూ వస్తాను!....

కుం: నిజం గానా?

గొం: నీతో నేను జట్టు కట్టాను గా?

కుం: నాకు ఏమవుతోందని....ఆనందంతల! ...నువ్వు నిజంగా నాతో జట్టుకట్టావా? ....స్వామీ....!

గొం: నిజం!....నిజంగా....నువ్వే నేను!...

కుం: సరే వెళదాం ...అవును గాని స్వామీ నిన్ను నేను 'నేస్తం' అని పిలుస్తాను!....నీకు కోపం వస్తుందా?

గొం: నీ మీద కోపం నాకు ఎప్పుడూ రాదు!

కుం: అవును, నేస్తం. మనిద్దరం జట్టుగా! పోదాం పద!

గొం: కాని ఒక విషయం....నువ్వు నన్ను మొయ్యాలి తెలుసా?

కుం: అప్పుడే వేళాకోళమాడుతున్నావా నేస్తం నీ కుంటివాడితో!....నిన్ను నేను మొయ్యగలనా?....

గొం: నేను నీ భుజంమీద కూర్చున్నాను. నువ్వు తెలుసుకోటం లేదు ఆ సంగతి!

కుం: ఇన్నాళ్ళెంత తేలికగా వున్నావు నేస్తం!.... నేను మాట్లాడలేకుండా వున్నాను ....నీతో ఏదో చెప్పదామని ప్రయత్నం నాకు ... గొంతుక నిండిపోతోంది....ఏదో బరువుగా, మూగగా....ఆనందం తినువంతా.... కృతజ్ఞత కళ్ళల్లో....మనసు మనసులో ...

గొం: దీనికి కారణం ఏమిటంటావ్?

కుం: ....ఆ గుడ్డివాడు....అమాయకుడు. ఈ దారి....ఈ నక్షత్రం....ఈ ముళ్ళ కంచెలు....ఈ చెట్లు ఈ పుట్ట....అన్నీ.... నాకు ఎంతో ఆనందంగా వుంది నృత్యం చెయ్యాలని.... కాని కుంటివాణ్ణి!....

గొం: ఏదీ నృత్యం చెయ్యి! నీ నేస్తానికి, నాకు, నీ నృత్యం చూపించవ్!

కుం: చాల్లే నేస్తం! నీ కుంటివాణ్ణి ఎలాగైతేం ఏడిపిస్తున్నావు!

గొం: నేనున్నానుగా! నువ్వు నృత్యం చెయ్యి!....నించో!....నిలబడు!....ఆ కర్ర పారెయ్యి!....జ్ఞాపకం చేసుకో నువ్వు భగవత్సాన్నిధ్యంలో వున్నావు!

కుం: అవును!.... నే నన్నీ చేయగలను!.... నేను భగవత్సాన్నిధ్యంలో వున్నాను....ఇదిగో కర్ర పారేస్తున్నాను?....పారేశాను!....అరె నించున్నాను!....అరె! అడుగులు పడుతున్నాయి....నేస్తం!....నేస్తం!....నా కాళ్లు వచ్చేశాయి!.... నేను నాట్యం చేస్తాను చూడు....భగవాన్!....భగవాన్.

(గజ్జెల ఘలఘుల. నాట్యసంగీతం... అంతకంతకు స్థాయి హెచ్చుతుంది....గజ్జెలు ఘల్ ఘల్ ఘల్ ....)

గొం: పాట.

ఎప్పుడున్నది ఎంత నిజమో
ఇప్పుడున్నది సరే నేమో
తెలుపులన్నీ తెలుసుకొనవో
తెలుసుకోగా బాటసారీ
కదిలిపోయే బాటసారీ
కదిలిపోయే బాటసారీ!

సంగీతం 'ఓ బాటసారీ' లోకి హెచ్చి ఆగిపోతుంది.

(కల విడిపోతుంది)

కుం: అరె!.... వెలుతురొస్తోంది... తెల్లారుతోంది....తెల్లారగానూ కల కల్ల కాదంటారు!....గుడ్డీ!....గుడ్డీ....లే! దేవుని దగ్గరికి పోదాంరా!....చాలాసేపు నిద్రపోయాం!

గు: అబ్బ!....నిద్దర లేపేశావూ!....సరే పద పోదాం!....నించో....

కుం: గుడ్డీ....నాకు బలే వింతకల వచ్చిందరా!

గు: నీకు కల నిద్రలోనే వస్తుంది! నాకు ఎప్పుడూ కలలే గా?.... నాకు కల్ల ఒక వ్యాసు తెలుసుకుంటేగా!....పద పోదాం....నీవు మీదికి ఎక్కు!....ఆ....అది!....

కుం: బలే వింత కలలే!....అసలు కళేమిటంటే....మన మిద్దరం కలిసి వెళుతున్నట్టూ ... (ఈ మాటలు ఫేడవుట్ అయిపోతాయి పూర్తిగా.)

గొం: (శ్లోకం) (గంభీరంగా.)

"యోమాం పశ్యతి సర్వత్ర
సర్వం చ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి
సచ మేన ప్రణశ్యతి."

(ఎక్కడో దూరాన)

(పాట) కదలిపోయే బాటసారీ
కదలిపోయే బాటసారీ
చెలికానికి సాగరా
అదను నీదే యోగరా.

★




చర్మ బాధల కన్నిటికీ

సైబాల్

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణ చేసి, విషక్రిమి నాశనియై శ్రేష్ఠతంగా పనిచేయుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది గజ్జి, పుండ్లు, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చుటలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధి చెందినది:

రమణీస్ బేబి గ్రైప్




తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ సోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్,

బరంపురం (గంజాం), బొంబాయి